# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME :118 EDITOR:CHERUKU UPENDAR, DATE : SUNDAY 03 SEPTEMBER 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 118 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : ఆదివారం 03 సెప్టెంబర్ 2023 పేజీలు : 4 వెల : 5/-

## ఆన్ లైన్‌లోనే ఓపీ..!

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

ప్రభుత్వాసుపత్రులు, ప్రైవేటు ఆస్ప త్రులకు...ఇలా ఎక్కడికి ఓపీ కోసం వెళ్లినా చీటీలు తీయడం మనందరికీ తెలిసిందే. కానీ తెలంగాణ సర్కారు... ప్రభుత్వ ఆసుపత్రుల్లో చీటీలు తీసే విధానాన్ని రద్దు చేయబోతుంది. ఆన్ లైన్ ద్వారానే ఓపీ చీటీలు తీసుకొని సేవలను వినియోగించుకునే వీలు కల్పిస్తోంది. ఈ విధానాన్ని




రాష్ట్ర వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో ఇప్పటికే అమల్లోకి తెచ్చింది. ఇతర

మిగతా 2లో...

## 8న మోడీ- బైడెన్ చర్చలు



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ భారత్ పర్యటన షెడ్యూల్ ఖరారయ్యింది. జీ20 సదస్సులో పాల్గొనేందుకు సెప్టెంబర్ 7న ఆయన న్యూఢిల్లీ రానున్నారు. సెప్టెంబర్ 10 వరకు నాలుగు రోజుల పాటు భారత్‌లో ఆయన అధికారిక పర్యటన కొనసాగనుంది. తనకు ప్రపంచంలో భారత్ అత్యంత ముఖ్యమైన దేశమని ఈ ఏటి జీ20 సదస్సుకు భారత్ సారథ్యంవహిస్తుండటం తెలిసిందే. సెప్టెంబర్ 9, 10 తేదీల్లో న్యూఢిల్లీలో నిర్వహించనున్న ఈ సదస్సుకు పలు ప్రపంచ దేశాల అగ్రనేతలు తరలిరానున్నారు. ఈ సదస్సుకు హాజరు కాలేకపోతున్నట్లు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రధాని నరేంద్ర మోదీకి రెండ్రోజుల క్రితం ఫోన్‌లో తెలియజేసినట్లు తెలుస్తోంది. అలాగే దేశ సరిహద్దుల వివాదం

మిగతా 2లో...



## కాంగ్రెస్‌లో ... పాలేరు పంచాయితీ



ఖమ్మం-ప్రభాత సూర్యుడు

ఒకరేమో ఓ పార్టీకి అధ్యక్షురాలు.. పాలేరు సీటు నుంచి పోటీ చేస్తానని ప్రకటించారు.. ఇప్పుడు కాంగ్రెస్‌లో పార్టీ విలీనంకోసం సిద్ధమవుతున్నారు.. మరొకరెమో పాలేరు నుంచి పోటీ చేయాలని కాంగ్రెస్‌లో జాయిన్ అయ్యారు.. ఇంకొకరు పార్టీలో జాయిన్ అయ్యేందుకు సిద్ధంగా ఉన్నారు.. కానీ.. పాలేరు సీటే కావాలంటూ డిసైడ్ అయ్యారు. సీటు ఒక్కటే.. ముగ్గురు అభ్యర్థుల పోటీ.. తెలంగాణ కాంగ్రెస్‌లో ఖమ్మం జిల్లా పాలేరు సీటు కీలకంగా మారింది. ఈ సీటు కోసం?షర్మిల, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పోటీ పడుతున్నారు. ఈ ముగ్గురు కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయాలని ఉవ్విళ్లూరుతున్నారు. పాలేరు సీటు కోసం మొదటి నుంచి ఆశ పెట్టుకున్న షర్మిల, ఏకంగా తన పార్టీనే కాంగ్రెస్‌లో విలీనం చేసేందుకు సిద్ధమయ్యారు. ఇక కొన్ని తనకు, తన అనుచరులకు కొన్ని సీట్లు ఇవ్వాలని, ముందే క్లారిటీతో కాంగ్రెస్ అధిష్ఠానంతో చర్చలు జరిపి..పార్టీలో చేరిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కూడా పాలేరు నుంచే పోటీకి సై అంటున్నట్లు సమాచారం. ఇక ఇటీవల బీఆర్ఎస్ నుంచి టిక్కెట్ ఆశించి, భంగపడిన మరో నేత తుమ్మల నాగేశ్వరరావు కూడా

మిగతా 2 లో...

## బ్యాంకులకు చేరిన 93 శాతం 2 వేల నోట్లు




ముంబై- ప్రభాత సూర్యుడు

ఈ ఏడాది మే 19వ తేదీన రూ.2 వేల నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ప్రకటించిన విషయం తెలిసిందే. అంతకు ముందే సామాన్యులకు కనిపించకుండా పోయిన 2 వేల నోట్లు ఆ తర్వాత పత్తా లేకుండా పోయాయి. 2 వేల నోట్లను మార్చుకునేందుకు సెప్టెంబర్ 30వ తేదీ వరకు గడువు ఉన్నప్పటికీ.. ఎక్కడా వాటితో లావాదేవీలు నిర్వహించడంలేదు. మే 19వ తేదీన రిజర్వ్ బ్యాంక్ 2 వేల నోట్లను విత్‌డ్రా చేసుకున్నప్పటి నుంచి ఆగస్టు 31వ తేదీ నాటికి 2 వేల


మిగతా 2లో...

## అర్హులైన పేదలందరికీ నీడ కల్పించడమే లక్ష్యం

### రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంత ఇంటి కల నెరవేర్చాలనే మంచి ఉద్దేశంతో డబుల్ బెడ్రూమ్లను నిర్మించి అర్హులైన నిరుపేదలందరికీ నీడ కల్పించడం జరుగుతుందని ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మంచి ఆలోచన ధోరణితో వీటిని పారదర్శకంగా కేటాయిస్తున్నారని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ ? మల్కాజిగిరి జిల్లాలోని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఉన్న అహ్మద్గూడలో శనివారం ముషీరాబాద్, మల్కాజిగిరి, సికింద్రాబాద్



నియోజకవర్గాల సంబంధించి నియోజకవర్గానికి 500 మంది అర్హులైన లబ్ధిదారులకు 4,428ం.

మిగతా 2 లో...

## కనిపించని వాన జాడ

### ఆగమాగం అవుతున్న రైతాంగం



నిజామాబాద్- ప్రభాత సూర్యుడు

వర్షాకాలం వచ్చింది. మొదట్లో కాస్త ఆలస్యంగా వానలు కురిసినప్పడికీ.. ఆ తర్వాత భారీ వర్షాలు కురిశాయి. మళ్లీ వరుణుడు కనిపించకుండా పోయాడు. ఎండాకాలంలో మండినంత స్థాయిలో సూర్యుడు మండిపోతున్నాడు. వానాకాలం సీజన్ మూడు నెలలు గురువారం రోజుతో ముగిసిపోయాయి. దీంతో అన్నదాతలు ఆగమైపోతున్నరు. పంట సాగులో తెగ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జూన్ నెల వర్షాభావంతో మొదలు కాగా.. జులైలో అధిక వర్షాలు, వరదలు సాగుకు తాత్కాలికంగా ఆటంకంగా మారాయి. అయితే వర్షాలు పడినప్పుడు నిండిన వాగులు, వంకలు, చెరువుల వల్ల కొద్దో గొప్పో పంటలసాగు మొదలు అయింది. ప్రస్తుతం వరినాట్లు కూడా పూర్తి అవుతున్నాయి. మొక్కజొన్న,

మిగతా 3 లో...

## రేవంత్ వర్సెస్ కవిత

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు


తెలంగాణ రాజకీయాల్లో ఎన్నికల వేడి అంతకంతకూ పెరుగుతోంది. సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. తాజాగా బెంగళూరులో డీకే శివకుమార్ తో రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఆ ఫోటోను ట్వీట్ చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత .. తెలంగాణ కాంగ్రెస్ ఢిల్లీ వయా బెంగళూరు అని అర్థం వచ్చేలా పోస్ట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఢిల్లీకి గులామలేనని ఈ సారి కూడా అంతే కానీ కొత్తగా బెంగళూరు బాస్ వచ్చారన్నట్లుగా కవిత ఆ పోస్ట్ చేశారు. వెంటనే రేవంత్ రెడ్డి.. సీఎం కేసీఆర్ ప్రధాని మోదీకి నమస్కరిస్తున్న ఫోటోపెట్టి కౌంటర్ ఇచ్చారు. ఇది కేసీఆర్ మ్యాజిక్కు.. జగమెరిగిన 'నిక్కర్'...లిక్కర్... లాజిక్కు అని విమర్శలు గుప్పించారు.



తెలంగాణ కాంగ్రెస్ లో చేరికలు, ఇతర వ్యూహాల విషయంలో డీకే శివకుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారని కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో గెలుపు కోసం ప్రియాంకా గాంధీ ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఈ క్రమంలో కర్ణాటకలో

మిగతా 2 లో...

## శివకుమార్‌తో రేవంత్ భేటీ



బెంగళూరు- ప్రభాత సూర్యుడు

తెలంగాణ కాంగ్రెస్‌లో రాజకీయం వేడి పెరిగింది. బీఆర్ఎస్ అసంతృప్తుల చేరిక... షర్మిల పార్టీ వీలనంతో హడావుడి మొదలైంది. తుమ్మలను కలిసి పార్టీలోకి ఆహ్వానించిన రేవంత్‌రెడ్డి.. ఆ తర్వాత బెంగళూరు వెళ్లారు. నిన్న రాత్రి డీకే శివకుమార్‌తో భేటీ అయ్యారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు తనను కలిశాడని... తెలంగాణ రాజకీయ పరిణామాలపై చర్చించామని డీకే శివకుమార్ ట్వీట్ కూడా చేశారు. అయితే, వీరిద్దరి మధ్య ఏయే అంశాలపై చర్చ జరిగిందనేది హాట్ టాపిక్‌గా మారింది.రెండు రోజుల కింద వైఎస్ షర్మిల ఢిల్లీలో సోనియా గాంధీ, రాహుల్? గాంధీతో భేటీ అయ్యారు. కాంగ్రెస్‌లో వైఎస్?ఆర్టీపీ విలీనంపై చర్చించారు. దాదాపు అన్నీ ఓకే అయినా.. ఆమె పోటీ చేసే స్థానంపైనే క్లారిటీ రాలేదు. షర్మిల పాలేరు టికెట్ ? కోసం పట్టుబడుతున్నారు. కాంగ్రెస్?లో పార్టీ విలీనంపై గతంలో చాలాసార్లు ఆమె డీకే శివకుమార్?తో భేటీ అయ్యారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి, డీకే

మిగతా 2లో...

## వైఎస్సార్‌కు వైఎస్ షర్మిల ఘన నివాళులు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల శనివారం పంజాగుట్ట వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. తరువాత ఆమె మీడియాతో మాట్లా డారు. కేసీఆర్ అవినీతి పాలన అంతం కావాలి. అందుకే సోనియా, రాహుల్ గాంధీని కలిశా. తెలంగాణలో 3800 ఐఓ పాదయాత్ర చేశా. ఒక యజ్ఞంలా పాదయాత్ర సాగింది. ప్రతి చోట ప్రజలు చెప్పిన సమస్యలు సామాన్యమైనవి






మిగతా 3లో...

## అక్కను అందుకే చంపేశాం




జగిత్యాల - ప్రభాత సూర్యుడు



జగిత్యాల జిల్లాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దీప్తి కేసును పోలీసులు ఛేదించారు. తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన ఈ కేసు అనేక మలుపులు తిరిగింది. చివరకు హంతకులు దీప్తి చెల్లి, ఆమె ప్రియుడే హంతకుడని తేల్చారు. దీప్తి సోదరి చందన, ఆమె ప్రియుడిని వారికి సహకరించిన మరో వ్యక్తిని పోలీసులు నిన్న అదుపులోకి తీసుకున్నారు. వారిని రహస్య ప్రాంతంలో విచారించారు. ఏపీలోని ప్రకాశం

మిగతా 3లో...

# ఆన్ లైన్‌లోనే ఓపీ..!

(మొదటి పేజీ తరువాయి)

ఆస్పత్రులకు కూడా ఈ విధానాన్ని విస్తరించనుంది. ఈ విధానంలో సర్కారు దవాఖానాల్లో రోగి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసి ఆధార్ అనుసంధానం చేస్తారు. ఇలా వైద్యసేవలు అందిస్తున్నారు. ఎవరైనా ఏదో సమస్యతో ఆసుపత్రికి వెళ్లినప్పుడు కచ్చితంగా చీటీ తీసుకోవాల్సి ఉంటుంది. అందులో సూచించిన మేరకు ఆరోగ్య సమస్యల ఆధారంగా ఆయా వైద్యుల వద్దకు వెళ్లి చూపించుకునే వాళ్లు. ఇవన్నీ మాన్యువల్ గానే జరిగేవి. రోగికి సంబంధించిన వివరాలు, ఆరోగ్య సమస్యలు, సిఫార్సు చేసిన వైద్య పరీక్షలు, తర్వాత రావాల్సిన సమయం, వైద్యం, ఆరోగ్య సమాచారం అంతా ఆ కాగితాల్లోనే ఉండేది. ఆసుపత్రికి వచ్చిన ప్రతీ సారి దీన్ని తీసుకు వస్తే దాని ఆధారంగా వైద్యులు చికిత్స చేసేవారు. రికార్డు తీసుకురాకున్నా, మర్చిపోయినా, అది పోయినా మళ్లీ ఓపీ తీసుకొని వైద్య సేవలు పొందాల్సి ఉంటుంది. కానీ ఇకపై అలా చీటీలు పట్టుకు రావాల్సిన పని లేకుండా చేసింది సర్కారు. మొదటి సారి మనం ఆస్పత్రికి వెళ్లినప్పుడు వ్యక్తి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఈక్రమంలోనే రోగికి సంబంధించి ఒక సీఆర్ నంబర్ జనరేట్ అవుతుంది. ఆ వ్యక్తి ఎప్పుడు ఆసుపత్రికి వచ్చినా ఈ నంబర్ ద్వారానే వైద్య సేవలు అందుతాయి. రోగికి సంబంధించిన వివరాలన్నీ ఆన్ లైన్‌లో ఎప్పుడూ ఉంటాయి. ఆ వ్యక్తి తర్వాత ఆసుపత్రికి వస్తే ఆధార్ లేదా సీఆర్ నంబర్ నమోదు చేస్తే రోగికి సంబంధించిన పూర్తి రికార్డు వైద్యులకు అందుబాటులోకి వస్తుంది. దీంతో ఆ వ్యక్తి గతంలో ఎలాంటి సమస్యతో వచ్చారు, ఎవరు చికిత్స చేశారు, ఎలాంటి చికిత్స అందించారు వంటి వివరాలు అన్ని పూర్తిగా తెలుస్తాయి. దాన్ని బట్టి వాళ్లు వైద్యం చేయడానికి కూడా చాలా వీలు ఉంటుంది.వేరే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినా ఈ వివరాలన్నీ అందుబాటులో ఉండటం వల్ల చికిత్స చాలా సులువు అవుతుంది. రోగి వేలి ముద్రతో కూడా వివరాలు అందుబాటులోకి వచ్చేలా అధికారులు ఏర్పాటు చేశారు. రెండోసారి ఆసుపత్రికి వచ్చినపుడు ఆస్పత్రి సిబ్బంది... ఆధార్ సంఖ్య నమోదు చేసి ఆన్ లైన్ ఓపీ ఇస్తారు. ఈ – సుశ్రూత్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టంలో వైద్య రికార్డులు అన్నీ అనుసంధానం చేయబడి ఉంటాయి. సర్కారు దవాఖానాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ల ద్వారా ఓపీ వివరాలు నమోదు చేస్తున్నారు.ఎప్పుడు ఆస్పత్రికి వెళ్లినా ఫైళ్లను తీసుకెళ్లే బాధ తప్పుతుంది. అది పోతుందేమో అనే టెన్షన్, పాడవుతుందనే బాధ లేకు పోతుంది. ముఖ్యంగా మాన్యువల్ రికార్డులతో అసలు పనే ఉండదు. ఎవరైనా రెండో సారి ఆస్పత్రికి వెళ్తే.. ఆలస్యం కాకుండా వెంటనే వైద్య సేవలు పొందవచ్చు. చికిత్స, వైద్యం, మందుల వివరాలను ఎప్పుడు కావాలన్నా పరిశీలించుకోవచ్చు. ఏ ప్రభుత్వ ఆసుపత్రిలోనైనా ఈ రికార్డు అందుబాటులో ఉంటుంది. ఒక్కసారి వివరాలు నమోదు చేసుకుంటే సరిపోతుంది. పదే పదే చేసుకోవాల్సిన పని లేదు. 'ఈ–సుశ్రూత్' యాప్‌లో వివరాలు ఉండటంతో.. ఏ ఆస్పత్రికి వెళ్లినా వైద్యులు చికిత్స అందిస్తారు. అయితే వైద్యులు ఎలాంటి చికిత్స అందిస్తున్నారునే దానిపై ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇతర ఉన్నత వైద్యులు పర్యవేక్షించేందుకు అవకాశం కూడా ఉంటుంది.రాష్ట్రంలోని సర్కారు దవాఖానాల్లో ఓపీ విధానం అమలు చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ తెలిపారు. వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఇతర ఆస్పత్రుల్లో కూడా ఈ సేవలు అందుబాటులోకి తెస్తున్నట్లు వివరించారు. దీని వల్ల మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీలు ఉంటుందని.. మొదటి సారి రోగి తన వివరాలను నమోదు చేసుకునే సమయంలో కాస్త రద్దీ ఉన్నప్పటికీ.. ఆ తర్వాత జాప్యం లేకుండా చికిత్స పొందవచ్చని పేర్కొన్నారు. అలాగే ఈ రద్దీని తగ్గించేందుకు అనేక ప్రత్యామ్నాయ మార్గాలు చేపట్టినట్లు స్పష్టం చేశారు.

# బ్యాంకులలకు చేరిన 93 శాతం 2 వేల నోట్లు

(మొదటి పేజీ తరువాయి)

రూపాయల నోట్లు బ్యాంకులకు భారీగా చేరుకున్నట్లు గణాంకాలు చెబుతున్నారు. రూ.3.32 లక్షల కోట్ల విలువైన అంటే రూ.2 వేల నోట్లలో 93 శాతం తిరిగి బ్యాంకుల వద్దకు వచ్చినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది.'బ్యాంకుల నుంచి అందిన డేటా ప్రకారం, ఆగస్టు 31, 2023 వరకు చెలామణిలో ఉన్న రూ. 2 వేల నోట్లలో రూ.3.32 లక్షల కోట్ల విలువైన 2 వేల రూపాయల నోట్లు బ్యాంకుల వద్దకు చేరాయి. మే 19, 2023 నాటికి చెలామణిలో ఉన్న మొత్తం రూ.2 వేల నోట్లలో 93 శాతం తిరిగి వచ్చాయి' అని ఆర్బీఐ తెలిపింది.ప్రస్తుతం చెలామణిలో ఉన్న రూ.2 వేల నోట్ల మొత్తం విలువ రూ.0.24 లక్షల కోట్లకు చేరినట్లు ఆర్బీఐ తెలిపింది. చెలామణి నుంచి బ్యాంకులకు తిరిగి వచ్చిన మొత్తం రూ.2 వేల నోట్లలో సుమారు 87 శాతం డిపాజిట్ల రూపంలో వచ్చాయని, మిగిలిన 13 శాతం ఇతర డినామినేషన్ల నోట్లతో మార్చుకున్నట్లు ప్రధాన బ్యాంకుల నుంచి సమాచారం వచ్చినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలిపింది. రూ. 2 వేల నోట్లను మార్చుకునేందుకు సెప్టెంబర్ 30వ తేదీ వరకు సమయం ఉందని, అప్పటి వరకు అవి చెలామణిలోనే ఉంటాయని భారతీయ రిజర్వ్ బ్యాంక్ పేర్కొంది. రూ. 2,000 కరెన్సీ నోట్లను చెలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు 2023 మే 19వ తేదీన రిజర్వ్ బ్యాంక్ ప్రకటించింది. బ్యాంక్ ఖాతాల్లోకి పింక్ నోట్ల డిపాజిట్ లేదా చిన్న నోట్లుగా మార్చుకోవడం 23 మే 2023 నుంచి ప్రారంభమైంది. ఇందుకు ఈ ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఆర్‌బీఐ గడువు ఇచ్చింది. అన్ని బ్యాంకుల శాఖలు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు చెందిన 19 ప్రాంతీయ కార్యాలయాల్లో పెద్ద నోట్లను మార్చుకోవచ్చు. 2 వేల రూపాయల కరెన్సీ నోట్లను రిజర్వ్ బ్యాంక్ ఉపసంహరించుకుంది తప్ప రద్దు చేయలేదు. కాబట్టి, ఇప్పటికీ రూ. 2000 నోట్లు చట్టబద్ధమైన కరెన్సీగానే కొనసాగుతాయి. వాటిని బ్యాంక్‌ల్లో డిపాజిట్ చేయడంతో పాటు, అన్ని రకాల లావాదేవీల కోసం ప్రజలు ఉపయోగించవచ్చు. పెద్ద నోట్ల మార్పిడి పూర్తి ఉచితం, బ్యాంకులు ఎలాంటి ఛార్జీలు విధించవు.డిజిటల్ లావాదేవీలు పెరగడంతో రూ. 2000 నోట్ల వినియోగం తగ్గిందని కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి టీవీ సోమనాథన్ చెప్పారు. 2016 నవంబర్ 8వ తేదీన పెద్ద నోట్ల రద్దు ప్రకటన కేంద్ర ప్రభుత్వం, దేశంలో నోట్ల కొరతను పూరించడానికి అదే నెలలో కొత్తగా రూ. 2000 నోట్లను ప్రవేశపెట్టిందని చెప్పారు. వచ్చిన కొత్తలో ఈ నోట్లను విపరీతంగా వినియోగించారని, ఇప్పుడు ఆ ధోరణి తగ్గిందని వివరించారు. ఎలక్ట్రానిక్ లావాదేవీలు బాగా విస్తరించడాన్ని దృష్టిలో ఉంచుకుని, పెద్ద విలువ గల నోట్లను ప్రభుత్వం వెనక్కు తీసుకుంటోందని, ఇకపై ఆ నోట్లను తీసుకెళ్లాల్సిన అవసరం లేదని అన్నారు.

# కాంగ్రెస్‌లో పాలేరు పంచాయితీ

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్‌లో చేరి, పాలేరు నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారు. దాంతో హస్తం పార్టీలో పాలేరు టిక్కెట్ పంచాయతీ ఇప్పుడు బెంగళూరుకు చేరింది. తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారిన డీకే శివకుమార్ దగ్గరికి పాలేరు పంచాయతీ చేరింది. అటు షర్మిల, ఇటు తుమ్మలతో వరుస భేటీలతో డీకే శివకుమార్ బిజీ అయ్యారు. ఇంతకీ.. పాలేరు టిక్కెట్‌ను ఎవరికిస్తారనే దానిపైనే సస్పెన్స్ కొనసాగుతోంది. ఓ వైపు షర్మిల డీకే శివకుమార్‌తో భేటీ అయి, పాలేరు విషయంపై స్పష్టత కోసం ప్రయత్నిస్తున్నారు. మరోవైపు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి.. తుమ్మల నాగేశ్వరరావును కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అయితే పాలేరుపై స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరడంతో, ఏకంగా ఈ పంచాయితీ డీకే దగ్గరికి చేరింది. ఆయనతో రేవంత్, తుమ్మల భేటీ తర్వాత దీనిపై అధిష్ఠానంతో మాట్లాడే అవకాశం ఉంది. ఆ తర్వాతే తుమ్మలకు స్పష్టమైన హామీ ఇచ్చే ఛాన్స్ ఉంది.డీకేతో భేటీ తర్వాత, పాలేరుపై క్లారిటీ వస్తే తుమ్మల త్వరలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు. ఇక తన అనుచరులతో కలిసి పాలేరులో బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉందని ఆయన వర్గీయులు చెబుతున్నారు. అదే జరిగితే, మరి షర్మిల ఏం చేయబోతున్నారు..? అధిష్ఠానం నుంచి ఆమెకు హామీ రాకపోతే సొంతగా బరిలో దిగుతారా..? లేక ఎంపీగా పోటీ చేస్తారా..? అనేది క్లారిటీ రావాల్సి ఉంది. తుమ్మలకు సీటు ఖరారైతే, పొంగులేటి ఏం చేయబోతున్నారనేది ఆసక్తిగా మారింది. తెలంగాణ రాజకీయాలపై తుమ్మలకు అపారమైన అనుభవం ఉంది. అనుచరులు కూడా కాంగ్రెస్‌లోకే వెళ్లాలని పట్టుబడుతున్నారు. నియోజకవర్గాలు, మండలాల వారీగా అనుచరులతో సమావేశమవుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ముఖ్యనేతలతో తుమ్మల వరుసగా భేటీ అవుతున్నారు. నిన్న రేవంత్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరావుతో భేటీ అయ్యారు. పాలేరు నుంచే పోటీ చేస్తానని అధిష్ఠానం ముందు తుమ్మల ప్రతిపాదన తీసుకొచ్చినట్లు సమాచారం. రేవంత్, డీకేతో భేటీ తర్వాత తుమ్మల బెంగళూరు నుంచి నేరుగా ఖమ్మం వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత అనుచరులతో మంతనాలు జరిపి.. తుది నిర్ణయం చెప్పబోతున్నట్లు పేర్కొంటున్నారు. తుమ్మల రాక కోసం అనుచరులు ఎదురు చూస్తున్నారు. అయితే, తుమ్మలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలెంటీ..? తుమ్మల డిమాండ్స్ ఏంటి అనేది హాట్ టాపిక్ గా మారింది.

# 8న మోడీ- బైడన్ చర్చలు

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కూడా ఈ సదస్సుకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.జీ20 సదస్సులో పాల్గొనేందుకు సెప్టెంబర్ 7న జో బైడెన్ న్యూఢిల్లీ వస్తున్నారు. మరుసటి రోజు.. అంటే సెప్టెంబర్ 8న ఆయన ప్రధాని నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నట్లు వైట్ హౌస్ ప్రకటించింది. ఉక్రెయిన్–రష్యా మధ్య కొనసాగుతున్న యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలపై ఏర్పడుతున్న ఆర్థిక, సాంఘిక ప్రభావాన్ని తగ్గించడంపై ఈ భేటీలో వారు చర్చిస్తారని పేర్కొంది. అలాగే ఇతర అంతర్జాతీయ సవాళ్లు, పేదరికంపై పోరాటం, వాతావరణ మార్పులు తదితర అంశాలపై వారు చర్చించనున్నారు.చైనా దుందుడుకు చర్యల కారణంగా ఆసియాలో నెలకొంటున్న ఉద్రిక్త పరిస్థితులపై కూడా ఈ సమావేశంలో చర్చించే అవకాశముంది. కీలకమైన అంతర్జాతీయ అంశాల విషయంలో ప్రధాని మోదీ చూపుతున్న చొరవను బైడెన్ ప్రత్యేకంగా అభినందించే అవకాశముంది. 2026లో జీ20 సదస్సుకు అమెరికా అతిథ్యం ఇవ్వనుందని అమెరికా అధికార వర్గాలు గుర్తుచేశాయి.జీ20 సదస్సు మధ్యలో పలు ఇతర దేశాల అగ్రనేతలతోనూ బైడెన్ విడివిడిగా భేటీకానున్నారు. ఆయా దేశాలతో అమెరికా దౌత్య సంబంధాలతో పాటు అంతర్జాతీయ అంశాలపై ఆయన చర్చించనున్నట్లు వైట్ హౌస్ వర్గాలు తెలిపాయిప్రపంచంలో అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న వర్తమాన దేశాలు జీ20 దేశాల సమాఖ్యలో సభ్య దేశాలుగా ఉన్నాయి. సభ్య దేశాలు రొటేషన్ పద్ధతిలో ఒక్కో సంవత్సరం జీ20 సదస్సుకు ఆతిథ్యమిస్తున్నాయి. జీ20లో సభ్యత్వమున్న దేశాల్లో భారత్, అమెరికా, చైనా, రష్యా, జర్మనీ, ఫ్రాన్స్, బ్రెజిల్, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, ది రిపబ్లిక్ ఆఫ్ కొరియా, మెక్సికో, సౌది అరేబియా, దక్షిణాఫ్రికా, బ్రిటన్, యూరోపియన్ యూనియన్, తుర్కియే దేశాలు ఉన్నాయి.ఢిల్లీలో జరిగే జీ20 సదస్సుకు బంగ్లాదేశ్‌తో పాటు ఈజిప్ట్, మారిషస్, నెదర్లాండ్స్, నైజీరియా, ఒమన్, సింగపూర్, స్పెయిన్, యూఏఈ దేశాలు అతిథులుగా హాజరుకానున్నాయి. జీ20 సదస్సు నేపథ్యంలో దేశ రాజధానిలో కనీవినీ ఎరుగని భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# రేవంత్ వర్సెస్ కవిత

(మొదటి పేజీ తరువాయి)

గెలపు అందించిన డీకే శివకుమార్ కు తెలంగాణ విషయంలోనూ బాధ్యతలిచ్చినట్లుగా తెలుస్తోంది. దీంతో రేవంత్ రెడ్డి తరచూ శివకుమార్ తో సమావేశం అవుతున్నారు. తాజాగా పార్టీలో మరికొన్ని చేరికలకు గ్రీన్ సిగ్నల్ కోసం ఆయన బెంగళూరు వెళ్లి శివకుమార్ తో సమావేశమైనట్లుగా తెలుస్తోంది. తుమ్మల నాగేశ్వరరావుతో పాటు మరికొంత మంది పార్టీలో చేరనున్నారు. అలాగే టిక్కెట్ల ఖరారుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించబోతున్నారు. వీటన్నింటిపై చర్చించేందుకు రేవంత్ బెంగళూరు వెళ్లినట్లుగా తెలుస్తోంది. అయితే తెలంగాణ రాజకీయాలు ఇలా ఢిల్లీ ప్రతినిధుల ముందు పెట్టి .. ఆత్మ గౌరవానికి భంగం కలిస్తున్నారని భారత రాష్ట్ర సమితి ఆరోపణ. బీఆర్ఎస్ హైకమాండ్ ప్రజలేనని.. మాకు ఢిల్లీలో ఎలాంటి బాసులు లేరని వారు చెబుతూ ఉంటారు. అయితే.. కేసీఆర్ ఢిల్లీ బాసులకు ఎలా వంగి వంగి నమస్కారాలు చేస్తారో చూడండంటూ రేవంత్ రెడ్డి ఫోటోలు విడుదల చేస్తున్నారు. ఢిల్లీలో పోరాటం అంటారు.. ఢిల్లీలో మాత్రం కలిసిపోతారని ఆయన తరచూ విమర్శిస్తూంటారు. బీఆర్ఎస్, బీజేపీ వేర్వేరు కాదని.. రెండు పార్టీలు ఒకటేనని ఆయన ఉద్దేశం

# శివకుమార్‌తో రేవంత్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

శివకుమార్ భేటీలోనూ... కాంగ్రెస్?లో షర్మిల పార్టీ విలీనం, దానికి సంబంధించిన విధి విధానాలపై చర్చించినట్టు సమాచారం. తుమ్మల నాగేశ్వర్?రావు చేరికపై కూడా డీకేతో రేవంత్‌రెడ్డి చర్చించారని వార్తలు వస్తున్నాయి. రేవంత్... సునీల్ కను గోలుతోనూ సమావేశమైనట్టు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. కాంగ్రెస్‌లో మొత్తంగా పాలేరు టికెట్‌పైనే పంచాయతీ నడుస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్ కండువా కప్పుకున్న పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాలేరులో పోటీ చేసేందుకే ఆసక్తి చూపిస్తున్నారు. మరోవైపు... కాంగ్రెస్ ఆహ్వానం మేరకు పార్టీలో చేరబోతున్న తుమ్మన నాగేశ్వరరావు కూడా పాలేరుపైనే పట్టుబిగిస్తున్నారు. ఇక, కాంగ్రెస్‌లో తన పార్టీ వీలనం చేయబోతున్న వైఎస్ షర్మిల కూడా పాలేరులో పోటీకే మొగ్గు చూపుతున్నారు. ఈ ముగ్గురిలో పాలేరు టికెట్ ఎవరికి కేటాయిస్తారనేది తేలాల్సి ఉంది. దీనిపైనే రేవంత్‌రెడ్డి.. డీకే శివకుమార్‌తో భేటీ అయినట్టు తెలుస్తోంది. అయితే, పాలేరు టికెట్ ఎవరికి ఇవ్వబోతున్నారన్నది మాత్రం ఇంకా సస్పెన్స్‌గానే ఉంది.బెంగళూరు పర్యటన ముగించుకుని రేవంత్‌రెడ్డి ఆదివారం హైదరాబాద్ వస్తారని గాంధీభవన్‌వర్గాలు చెప్తున్నాయి. రేవంత్‌రెడ్డి హైదరాబాద్ వచ్చాక.. డీకేతో ఏ విషయాలపై చర్చించారో తెలిసే అవకాశం ఉందంటున్నారు. పాలేరుపై క్లారిటీ వస్తే తుమ్మల కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటారని.. పాలేరులో బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉందని ఆయన వర్గీయులు చెప్తున్నారు. డీకే శివకుమార్‌తో భేటీ అయిన రేవంత్‌రెడ్డి... తుమ్మలకు పాలేరు సీటుపై ఎలాంటి హామీ ఇచ్చారు. అనుచరులతో సమావేశమవుతున్న తుమ్మల ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారు అనేది ఉత్కంఠగా మారింది.

# అర్హులైన పేదలందరికీ నీడ కల్పించడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఇళ్ళకు గాను 1,500 కి రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి, ముషీరాబాద్, సికింద్రాబాద్ నియోజకవర్గాల లబ్ధిదారులకు 500 చొప్పున 1500 మందికి అలాట్మెంట్ సర్టిఫికెట్లను సైతం అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంత ఇంటి కల సాకారం చేయాలనే మంచి ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్రూమ్ ఇళ్ళను అన్ని వసతులతో కట్టించి పంపిణీ చేయడం జరుగుతుందని ఇలాంటివి దేశంలో ఎక్కడ కూడా చేపట్టలేదని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి కేసీఆర్ కల నిజమైందని ఈ రోజు ఎంతో గొప్ప రోజు అని అన్నారు. అలాగే అర్హులైన పేదవారికి ఎలాంటి పైరవీలు, తదితరాలు లేకుండా పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయించడం జరుగుతుందని దీనికి ప్రత్యేక సాఫ్ట్వేర్ రూపొందించడం జరిగిందని దీనివల్ల ఎలాంటి పరిస్థితుల్లో కూడా అనర్హులకు ఇళ్ళ కేటాయింపులు జరగకుండా అర్హులకు మాత్రమే ఇళు ళ వచ్చేలా రూపొందించారని ఇది ఎంతో గొప్ప విషయమని మంత్రి మల్లారెడ్డి వివరించారు. దీనివల్ల పైరవీలు, రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన వారిఇ ఇళ్ళ కేటాయింపు జరుగుతుందని తెలిపారు. మూడు నియోజకవర్గాల్లో మొదటి విడతలో 1,500 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను అందచేయడం జరిగిందని మంత్రి తెలిపారు. దీంతో పాటు అర్హులైన మిగిలిన లబ్ధిదారులకు రెండు, మూడో, నాలుగవ దశల్లో డబుల్ బెడ్రూమ్ములు కేటాయించడం జరుగుతుంని ఇది నిరంతర ప్రక్రియ అని అర్హులందరికీ డబుల్ బెడ్రూమ్ములు అందచేయడం జరుగుతుందని మంత్రి మల్లారెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం నిర్మించిన డబుల్ బెడ్రూమ్ముల్లో అన్ని రకాల వసతులు, సౌకర్యాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. అర్హులైన వారందరికీ దశల వారీ ఆ డబుల్ బెడ్రూమ్ముల పంపిణీ జరుగుతుందని ప్రస్తుతం ఇళ్ళు రాని వారు ఎలాంటి ఆందోళన చెందవద్దని అర్హులకు తప్పకుండా ఇళ్ళు వస్తాయని మంత్రి మల్లారెడ్డి తెలిపారు. డబుల్ బెడ్రూమ్ములకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ళను కేటాయిస్తామని దేశంలో ఇంత గొప్ప కార్యక్రమం ఎక్కడా లేదన్నారు. పేదలపై ఒక్క పైసా భారం పడకుండా ఖర్చు లేకుండా అన్ని వసతులతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేయడం తెలంగాణ రాష్ట్రం, సీఎం కేసీఆర్కే దక్కుతుందన్నారు. గృహలక్ష్మి పథకం కింద అర్హులైన వారిని ఎంపిక చేసి వారికి కూడా సొంత ఇంటిని నిర్మింపచేయడం జరుగుతుందని మంత్రి మల్లారెడ్డి తెలిపారు. ప్రస్తుతం దేశంలోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్తోందని ఈ విషయంలో రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చేస్తున్న కృషి ఎంతో ఉందని సమావేశంలో మంత్రి చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రానికి టీహబ్ వంటి ఎన్నో రకాల వాటిని తీసుకువచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని ఈ విషయంలో ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీలో 9 లక్షల మంది హైదరాబాద్లోనే ఉద్యోగాలు చేస్తున్నారని ఇది మంత్రి కేటీఆర్ కృషికి నిదర్శనమని ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు గురుకుల పాఠశాలల ద్వారా ఒక్కో విద్యార్థికి సంవత్సరానికి రూ.1.25 లక్షలు వెచ్చిస్తూ ఉన్నత చదువులు చదివిస్తోందని... అలాగే నిరుపేదలకు ఇంగ్లీష్ మీడియం స్కూళ్ళు, ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్, దేశీ విద్య ద్వారా ప్రభుత్వం వారికి అన్ని రకాలుగా సహకరిస్తూ ఆదరిస్తోందని రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉండటం ఎంతో అదృష్టమని ఆయన ప్రతి ఒక్కరి కష్టసుఖాలు తెలిసిన వ్యక్తి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలను వేరే రాష్ట్రాలు ఆచరిస్తున్నాయని ఇది ఎంతో గర్వకారణమని ఈ విషయంలో ముఖ్యమంత్రిని అన్ని రాష్ట్రాల వారు ఆదర్శంగా తీసుకుంటున్నారని అన్నారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టే ప్రతి కార్యక్రమం ఎంతో గొప్పదని ఇక్కడ మనం చేపడుతున్న పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను దేశంలోని ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం మూడు నియోజకవర్గాలకు నియోజకవర్గానికి 500 మందికి చొప్పున 1,500 మంది అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్రూమ్ములు కేటాయించడం జరిగిందని అన్నారు. పేదవారికి సొంతింటి కలను సాకారం చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన ఈ కార్యక్రమం ఒక యజ్ఞంలా ముందుకు సాగుతోందని అర్హులందరికీ డబుల్ బెడ్రూమ్ములు అందేలా చూస్తామని తెలిపారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్ళ కేటాయింపులో ఎలాంటి రాజకీయాలు, పైరవీలకు తావులేకుండా పారదర్శకంగా చేపట్టడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులకు అందుతున్నాయని వారు ప్రస్తుతం ఎంతో ఆనందంగా, సంతృప్తిగా ఉన్నారని ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు.

## సంపాదకీయం

### ముందస్తు ఎన్నికలా...

# జమిలీ ఎన్నికలా..!

దేశవ్యాప్తంగా రాజకీయాలు శరవేగంగా మారిపోతున్నాయి. ముందస్తు ఎన్నికలు వస్తాయని ప్రచారం జరుగుతున్న వేళ అనూహ్యంగా వన్ నేషన్ ? వన్ ఎలక్షన్ నినాదం తెరమీదకు వచ్చింది. ఎప్పుడు ఏమైనా జరగొచ్చన్న ఉద్దేశంతో అటు విపక్ష కూటమి ఇండియా కూడా ఎన్నికలకు సిద్ధమంటూ సవాల్ చేస్తోంది. ఉమ్మడి కార్యాచరణతో ఉద్యమాలు చేయడంతో పాటు? సీట్ల సర్దుబాటు చేసుకోవాలని కూటమి నిర్ణయించింది.దేశ రాజకీయాల్లోనూ అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నెల 18 నుంచి ప్రత్యేకంగా పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేసింది ప్రభుత్వం.పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల తేదీలను ప్రకటించిన తర్వాత ఢిల్లీలో ఓ రకమైన రాజకీయ వాతావరణం ఏర్పడింది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు అని కేంద్రం ప్రకటన చాలా మందిని ఆశ్చర్య పరిచింది. వెంటనే వన్ నేషన్ -వన్ ఎలక్షన్ తెరపైకి వచ్చింది. మాజీ రాష్ట్రపతి కోవింద్ ఆధ్వర్యంలో 18 మంది సభ్యులతో కమిటీ.. సెప్టెంబర్ 17వ తేదీలోపు నివేదిక ఇవ్వాలని ఆదేశం. దీనిపై ఢిల్లీతోపాటు దేశంలోని అన్ని రాజకీయ పార్టీల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. రామ్ నాథ్ కోవింద్ తో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా భేటీ అయ్యాడు. ఏం చర్చించారో తెలియదు కానీ.. బీజేపీ అనుకూల పక్షాలన్నీ జమిలీ ఎన్నికలకుమద్దతుగామాట్లాడటం ప్రారంభించాయి. మోదీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉన్నతాధికారులకు కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. కేబినెట్ కార్యదర్శులు, వివిధ శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులు అందరూ ఢిల్లీలోనే ఉండాలని.. రాష్ట్రాల పర్యటనలు రద్దు చేసుకోవాలని.. మిగతా అన్ని పనులు రద్దు చేసుకుని వెంటనే ఢిల్లీకి వచ్చేయాలని ఆదేశించింది కేంద్రం. ప్రధాన మంత్రి కార్యాలయం అనుమతి లేకుండా ఏ శాఖ కార్యదర్శి ఢిల్లీ వదిలి వెళ్లరాదంటూ హుకూం జారీ చేసింది. ప్రత్యేక సమావేశాల్లో కీలక బిల్లులను తీసుకురానున్నందున అధికారులపై ఈ ఆంక్షలను విధించినట్లు తెలుస్తోంది. లోక్ సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రజాధనం ఆదా అవుతుందని.. ఎన్నికల నుంచి పరిపాలనా దృష్టిని అభివృద్ధిపై మళ్లించవచ్చని లా కమిషన్ ఇప్పటికే సూచించింది. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల దేశం నిరంతరం ఎన్నికల మోడ్ లో ఉండకుండా నిరోధించవచ్చు. అందువల్ల పరిపాలన దృష్టి అభివృద్ధి పైనే ఉంటుందని లాకమిషన్ నివేదిక సూచించింది. కానీ ప్రస్తుత రాజ్యాంగ చట్టంలో వన్ నేషన్.. వన్ ఎలక్షన్ నిర్వహించడం సాధ్యం కాదని కూడా కమిషన్ నివేదికలో పేర్కొంది. ఇది జరగాలంటే రాజ్యాంగంలో సవరణ అవసరం అని తెలిపింది. అందుకే రాజ్యాంగ సవరణల బిల్లును ప్రవేశపెడతారని వార్తలు వస్తున్నాయి. అయితే జమిలీ ఎన్నికలు నిర్వహించాలంటే రాజ్యాంగంలో కనీసం ఐదు అధికరణలను సవరించాల్సి ఉంటుందని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో రాజ్యసభలో వెల్లడించారు. అయితే ఆ సవరణల కోసమే సెప్టెంబర్ 18 నుంచి 22 వరకు ఐదు రోజుల పాటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించనుందనే టాక్ వినిపిస్తోంది. ఈ సమావేశాల్లో రాజ్యాంగంలోని ఐదు అధికరణలను సవరించి..జమిలి బిల్లు తీసుకొచ్చే అవకాశాలున్నాయని ఎక్కువ మంది నమ్ముతున్నారు. ఈ ప్రకటన వచ్చిన కొద్ది గంటల్లోనే వన్ నేషన్ ? వన్ ఎలక్షన్ బిల్లు పెడతారంటూ వార్తలు హల్‌చల్ చేశాయి. ఇదంతా నిజమా? అబద్ధమా అంటూ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుండగానే మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం కమిటీ కూడా ఏర్పాటు చేసింది. దీంతో అంతటా ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. ముఖ్యమైన విషయాలు అంశాలు ఉన్నాయనే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేశామన్న కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి వ్యాఖ్యలు మరింత ఉత్కంఠ రేపుతున్నాయి. అటు జమిలి ఎన్నికలు వార్తలపై ఆయా పార్టీల నుంచి భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో ఓడిపోతామనే భయంతోనే బీజేపీ జమిలి జపం చేస్తుందన్నారు తెలంగాణ మంత్రి తలసాని. అటు వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఎలా సాధ్యమని ప్రశ్నించారు సీపీఐ నేతలు. రాజ్యాంగాన్ని ఇష్టం వచ్చినట్టు మార్చడానికివీల్లేదంటున్నారు సీపీఐ నేతఅటు ముందస్తు ఎన్నికలు వచ్చే అవకాశం ఉందంటున్న విపక్ష కూటమి.. సిద్ధమవుతోంది. ముంబైలో జరిగిన ఇండియా కూటమి కీలక నిర్ణయాలు తీసుకుంది. పలు కమిటీలు వేసిన ఇండియా కూటమి.. సాధ్యమైనంత త్వరగా సీట్లు సర్దుబాటు చేసుకోవాలని తీర్మానం చేసింది. ఇండియా కూటమి అంటే 60శాతం ప్రజలు అంటున్న రాహుల్ గాంధీ విజయంపై ధీమా వ్యక్తం చేశారు.మొత్తానికి దేశ రాజకీయాల్లో రాబోయే పార్లమెంట్ సమావేశాలు కీలకమలుపు కాబోతున్నాయా? ముందస్తు వచ్చినా సంచలనమే? వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు పెట్టినా అంతకుమించిన ప్రకంపనలే పుట్టిస్తాయనడంలో సందేహం లేదు. మరి ఏది నిజం కాబోతుంది?. కానీ కేంద్రం ఏం చేయాలనుకుంటే అది చేయగలుగుతుంది. ఎందుకంటే అధికారం కేంద్రం చేతుల్ల ?ఉంది. ఒక వేళ ప్రజావ్యతిరేకమైనా ఆమోదిస్తే బీజేపీ పెద్దలు మూల్యం చెల్లించుకుంటారు.

## మరణం లేని మహనీయుడు వైఎస్సార్

### పొంగులేటి కార్యాలయంలో ఘనంగా వైఎస్ వర్ధంతి



**కొత్తగూడెం - ప్రభాత సూర్యుడు :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సంక్షేమాలకు శ్రీకారం చుట్టింది కీర్తిశేషులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాల్ రావు, ఆళ్ల మురళి కొనియాడారు. శనివారం కొత్తగూడెం లోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమక్షంలో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ నమ్ముకున్న వాళ్ల కోసం ఎంతవరకైనా వెళ్లే గొప్ప వ్యక్తిత్వం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డిదనీ అన్నారు. తాండ్ర నాగబాబు, మైనారిటీ నాయకులు ఖలీల్, లక్కినేని సాయి, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌కు వైఎస్ షర్మిల ఘన నివాళులు

(మొదటిపేజీ తరువాయి)
కావు. ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు కాలేదు. ప్రతి మాట తుంగలో తొక్కాడు. తెలంగాణ ఖజానా దోచుకున్నారు. కేసీఆర్ పందికొక్కులా రాష్ట్ర సంపద తిన్నాడు. కేవలం కుటుంబం కోసమే రాష్ట్రం తెచ్చుకున్నట్లు ఉందని అన్నారు. మొత్తం అమ్మే స్తున్నారు. 30 వేల ఎకరాలు అమ్మేశాడు. ఎన్నికలు వచ్చాయి కాబట్టి కర్ణుడు నిద్ర లేచాడు. కేసీఆర్ పాలనకు అంతం కోసమే రాహుల్ ,సోనియా గాంధీలతో చర్చ జరిగింది. సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. చర్చలు సానుకూలంగా జరిగాయి. త్వరలో అన్ని విషయాలు వెల్లడిస్తానని అన్నారు. కొంత మంది మా పార్టీ లీడర్లు నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వాళ్ళ అందరికీ మీ చెల్లిగా,అక్కగా ఒక మాట చెప్తున్న. రాజకీయం అంటే వండినట్లు ,తిన్నట్లు కాదు. - రాజకీయాలు చేయడం అంటే చిత్తశుద్ధి ఉండాలి. ముందు చూపు ఉండాలి,ఓపిక ఉండాలి. రెండేళ్లలో నాతో కలిసిన ప్రతి నాయ కుడికి , కార్యకర్తకు మాట ఇస్తున్న. - నేను నిలబడుత, మిమ్మల్ని నిలబెడునని అన్నారు. నా పై నిందలు వేసే వాళ్ళు కూడా బాగుండాలి అని కోరుకుంటున్న. వైఎస్సార్ పేరును ఎఫ్ఐఆర్ ఖీ లో చేర్చింది సోనియా గాంధీ అని మా వాళ్ళే నన్ను ప్రశ్నించారు. వైఎస్సార్ విగ్రహం సాక్షిగా ఒక విషయం చెప్పాలి. నేను ఈ విషయం చెప్పక పోతే వైఎస్సార్ అభిమానులకు అసలు విషయం తెలియదు. ఇదే అంశం సోనియా దగ్గర ప్రస్తావనకు తెచ్చాను. రాజీవ్ గాంధీ చనిపోయాక కూడా సిబిఐ ఛార్జ్ షీట్ లో చేర్చారు అని చెప్పారు. ఆ బాధ ఎంటో మాకు తెలుసు అని అన్నారు. మాకు తెలిసి తెలిసి అలాంటి అవమానం మేము ఎలా చేస్తాం అన్నారు. వైఎస్సార్ పై మాకు అపార మైన గౌరవం ఉంది అన్నారు. వైఎస్సార్ కుటుంబానికి ద్రోహం ఎలా చేస్తాం అన్నారు. వైఎస్సార్ లేని లోటు మాకు ఈ రోజు కూడా తెలుస్తుంది అన్నారు. నాకు అర్థమైంది ఏమిటి అంటే..వాళ్ళు తెలియక చేసిన పొరపాటే. కాంగ్రెస్ తెలిసి చేసిన తప్పు కాదు. వైఎస్సార్ ను సోనియా , రాహుల్ అపారంగా గౌరవం ఇస్తున్నారు. నేను నిర్ధారణకు వచ్చిన తర్వాతే సోనియా తో ,రాహుల్ తో చర్చలు జరిపానని అన్నారు.

# అక్కను అందుకే చంపేశాం

(మొదటిపేజీ తరువాయి)
జిల్లా ఒంగోలులో ఈ ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. మొదటి నుంచి ఈ కేసులో సోదరిపైనే అనుమానం ఉండేది. అయితే హత్య జరిగిన రెండోరోజు తమ్ముడికి ఫోన్ చేసిన చందన... తనకు ఎలాంటి పాపం తెలియదని కన్నీళ్లు పెట్టుకుంది. దీంతో అసలు హంతకుడు ఎవరు అనే సస్పెన్షన్ కొనసాగింది. చివరకు పోలీసులు తమ స్టైల్‌లో విచారించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. సరిగ్గా అక్క చనిపోయిన రోజే సోదరి కనిపించకపోవడంతో పోలీసులు ఆ దిశగా దర్యాప్తు సాగించారు. తెల్లవారుజామున బస్టాండులో ప్రియుడితో కనిపించడం సైతం అనుమానాలను బలపరిచింది. చివరకు అదే నిజమైంది.

హైదరాబాద్‌లో బీటెక్ చదివిన చందన... తన కాలేజీలో సీనియర్ వ్యక్తిని ప్రేమించింది. పెళ్లి కూడా చేసుకుందామని అనుకుంది. విషయాన్ని అక్క అయిన దీప్తికి చెప్పింది. చెల్లి చందన ప్రేమ సంగతి తెలుసుకున్న అక్క దీప్తి విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. ఆ వ్యక్తి వేరే మతస్తుడు కావడంతో కుటుంబ సభ్యులు చందన ప్రేమ పెళ్లికి అంగీకరించలేదు. విషయంపై చర్చలు నడుస్తుండగానే వేరే బంధువులు ఇంటికి వెళ్లారు వాళ్ల పేరెంట్స్. ఇంట్లో దీప్తి, చందన మాత్రమే ఉన్నారు. తన ప్రేమ పెళ్లికి అక్క దీప్తియే అడ్డంకిగా ఉందని మెయిన్ విలన్ అవుతుందని భావించింది చందన. అక్క అడ్డుతొలగించుకునేందుకు డిసైడ్ అయింది. లిక్కర్ తెచ్చుకోవడానికి అని చెప్పి వెళ్లి చందన.. తన ప్రియుడిని ఇంటికి పిలిచింది. ఇలా వచ్చిన వాళ్లిద్దరు దీప్తిని చంపేసి అక్కడి నుంచి ఎస్కేప్ అయినట్టు పోలీసులు చెబుతున్నారు. చందన, ఆమెప్రియుడు దీప్తిని చంపడంలో, అక్కడి నుంచి ఎస్కేప్ అవ్వడంలో కొందరి బంధువులు, డ్రైవర్ పాత్ర ఉన్నట్టు పోలీసులు తేల్చారు. వారిని కూడా అదుపులోకి తీసుకొని విచారించారు.

ఏపీకి చెందిన బంక శ్రీనివాస్ రెడ్డి, మాధవి దంపతులు 25 ఏళ్ల కిందటే కోరుట్లకు వచ్చి భీముని దుబ్బలో స్థిరపడ్డారు. శ్రీనివాస్ రెడ్డి ఇటుక బట్టీ వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ దంపతలుకు ఓ కుమారుడు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పెద్ద కూతురు 24 ఏళ్ల దీప్తి సాఫ్ట్ వేరఇంజినీర్. కాగా, కోరుట్లలోనే ఉంటూ ప్రస్తుతం వర్క్ ఫ్రమ్ హోం చేస్తుంది. రెండో కూతురు చందన బీటెక్ పూర్తి చేసింది. ఇంటి వద్దే ఉండగా, కుమారుడు బెంగళూరులో డిగ్రీ చదవుతున్నాడు. శ్రీనివాస్ రెడ్డి, మాధవి దంపతులు సోమవారం రోజు ఉదయం హైదరాబాద్ లోని బంధువుల గృహ ప్రవేశానికి వెళ్లారు. కుమారుడు బెంగళూరులో చదువుకుంటుండగా.. ఇంట్లో అక్కాచెల్లెళ్లు దీప్తి, చందన మాత్రమే ఉన్నారు. ఆరోజు రాత్రి 10 గంటల వరకు అక్కాచెల్లెళ్లతో తల్లిదండ్రులు ఫోన్ లో మాట్లాడారు. మరుసటి రోజు వస్తామని తల్లిదండ్రులు చెబితే దీప్తి, చందన సరే అన్నారు. మరుసటి రోజు ( మంగళవారం) ఉదయం కూతురి నెంబర్ కు శ్రీనివాస్ రెడ్డి కాల్ చేశాడు. ఆమె లిఫ్ట్ చేయడం లేదని మరో కూతురు నెంబర్ కాల్ చేస్తే స్విచ్ఛాఫ్ రావడంతో వారికి అనుమానం కలిగింది. పెద్ద కూతురు దీప్తి ఫోన్ లిఫ్ట్ చేయలేదు. చిన్న కూతురు చందన ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో పక్కింటి వాళ్లకు ఫోన్ చేసి ఇంట్లో చూడాలని అడిగారు. మధ్యాహ్నం ఓ మహిళ వెళ్లి చూడగా తలుపు బయట నుంచి గొళ్లెం పెట్టి ఉంది, లోపలికి వెళ్లి చూడగా చిన్న కూతురు చందన కనిపించలేదు. పెద్ద కూతురు దీప్తి సోఫాలో కనిపించింది. భయంతో స్థానికులను పిలవగా వాళ్లు వచ్చి చూసి దీప్తి అప్పటికే చనిపోయి ఉందని నిర్ధారించుకున్నారు. పోలీసులతో పాటు వారి తల్లిదండ్రులకు సమాచారం అందిం చారు. మెట్ పల్లి డీఎస్పీ వంగ రవీందర్ రెడ్డి, సీఐ లక్ష్మీ నారాయణ, ఎస్సై కిరణ్ కుమార్, చిరంజీవి అక్కడికి వెళ్లి పరిశీలించారు. వంట గదిలో వోడ్కా, బ్రీజర్, వెనిగర్, నిమ్మకాయలు, స్నాక్స్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. రాత్రి అక్కాచెల్లెళ్లు మద్యం సేవించారని అనుకున్నారు. కానీ తెల్లవారుజామున అక్క సోఫాలో చనిపోయి కనిపించగా, చెల్లెలు ఓ యువకుడితో నిజామాబాద్ వెళ్లే బస్సు ఎక్కినట్లు సీసీటీవీలో రికార్డ్ అయింది. తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. తాను అక్కను చంపలేదంటూ సోదరుడు సాయికి రెండో అక్క చందన వాయిస్ మెస్సేజ్ చేసినట్లు సర్క్యులేట్ అయింది. మరోవైపు దీప్తి శరీరంపై గాయాలు ఉన్నాయని వైద్యులు తెలిపారు. దాంతో ఆమెపై దాడి చేసి హత్య చేసింది ఎవరు, ఆమె చెల్లెలు చందన అదే సమయంలో ఇంటి నుంచి ఎందుకు వెళ్లిపోయిందనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చివరకు చంపింది ఎవరో కాదు సొంత చెల్లి, ఆమె ప్రియుడే ఈ ఘోరానికి పాల్పడినట్టు తేల్చారు పోలీసులు

**ఐదుగురు అరెస్టు**


కోరుట్ల కు చెందిన దీప్తి మర్డర్ కేసు లో ఐదుగురిని పోలీసులు అరెస్టు చేసారు. దీప్తి మృతి కేసు విచారణకు 5 బృందాలు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ భాస్కర్ వెల్లడించారు. నిందితులంతా ఆర్మూర్- బాల్కొండ రూట్ లో పట్టుబడ్డారు. చందన కు సుల్తాన్ అనే ప్రేమికుడు ఉన్నాడు. గత నెల19న వచ్చి కోరుట్ల కు వచ్చిన సుల్తాన్ ను పెళ్లి చేసుకోవాలని కోరింది ప్రియుడికి ఫోన్ చేయడంతో కోరుట్లకు సుల్తాన్ వచ్చాడు. ప్లాన్ లో భాగంగా చందన అక్కకు వోడ్కా తెప్పించింది. ఇద్దరు కలిసి తాగారు. తరువాత ఇంట్లో ఆభరణాలు తెస్తుండగా దీప్తి అరవడం తో చున్నీ తో బిగించి తర్వాత ప్లాస్టర్ వేసారు. ఇంట్లో నుంచి వెళ్లెప్పుడు దీప్తి నోటికి ప్లాస్టర్ తీసి వెళ్లింది. అప్పటికే దీప్తి మృతి చెందింది. హత్య కేసులో ఐదుగురు నిందితులు అరెస్ట్ అయ్యారు. బంగారం తో పాటు నగదు రికవరీ చేసినట్లు ఎస్పీ భాస్కర్ వెల్లడించారు.

# కనిపించని వాన జాడ

(మొదటిపేజీ తరువాయి)
పత్తి వంటి ఇతర పంటలు మొలకల దశలో ఉన్నాయి. వీటికి వర్షాల అవసరం ఎక్కువగా ఉంది. కానీ ఆగస్టు నెలలో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. సెప్టెంబర్ నెల మొదటి నుంచి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం చెప్పడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. 2వ తేదీ శనివారం రోజు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ముఖ్యంగా ఆదిలాబాద్, కుమురం భీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి తదితర జిల్లాల్లో పెద్ద ఎత్తున వర్షాలు కురుస్తాయని రైతులు సంబుర పడిపోతున్నారు. ఈ ఏడాది వర్షా కాలంలో మొత్తం అంటే 92 రోజుల్లో 43 రోజుల పాటు వర్షాలు కురిశాయి. 579.9 మిల్లీ మీటర్ల వర్షానికి గాను 642.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది. ఇలా 12 శాతం అధిక వర్షపాతం నమోదైంది. సంఖ్యల పరంగా చూస్తుంటే వర్షం ఎక్కువగా నమోదు అయినట్లు కనిపిస్తున్నా.. ఒక నెలలో అతివృష్టి తప్పు అవసరమైన సమయాల్లో అసలు వర్షమే కురవలేదు. ఇప్పటి వరకు 13 జిల్లాల్లో మాత్రమే అధిక వర్షపాతం నమోదు అయింది. యాదాద్రి భువనగిరి, కరీంనగర్, వరంగల్, జగిత్యాల, హన్మకొండ, జనగామ, పెద్దపల్లి, భూపాలపల్లి, వికారాబాద్, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, మెదక్, నిర్మల్ జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదు అయింది. నల్గొండ, పెద్దపల్లి, ఖమ్మం, సూర్యాపేట, మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జోగులాంబ గద్వాల, మహబూబ్ నగర్, హైదరాబాద్, కామారెడ్డి, వనపర్తి, మహబూబాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డి, నారాయణపేట, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో సాధారణ వర్షపాతం మాత్రమే నమోదు అయింది. జూన్‌లో 129.4 మిల్లీ మీటర్లకు 72.6 (44 శాతం లోటు) మిల్లీ మీటర్లకు వర్షం పడింది. జులై నెలలో 229.1 మిల్లీ మీటర్లకు గాను 489.9 మి.మీ. వర్షం పడింది. ఇది సాధారణం కంటే 114 శాతం అధికం. అలాగే ఆగస్టు నెలలో 217.4 మిల్లీ మీటర్లకు గాను 80 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. ఇది 63 శాతం లోటు. మూడు నెలల్లో.. ఖమ్మం జిల్లాలో 15 శాతం, నల్గొండలో 14 శాతం, సూర్యాపేటలో 13 శాతం, జోగులాంబ గద్వాలలో 5 శాతం లోటు వర్షపాతం నమోదు అయింది. అతి తక్కువగా హైదరాబాద్‌లో 22 రోజులు మాత్రమే వర్షం కురిసింది.

నాగర్ కర్నూల్ లో 25, రంగారెడ్డిలో 26, వనపర్తిలో 27, మహబూబ్ నగర్ 28, యాదాద్రి, వికారాబాద్‌లలో 29 రోజుల చొప్పున వర్షం పడింది. ములుగు జిల్లాలో అత్యధికంగా 47 రోజుల పాటు వర్షపాతం నమోదు అయింది. భద్రాద్రి జిల్లాలో 45 రోజులు, ఆదిలాబాద్‌లో 42 రోజుల పాటు వర్షం పడింది. రాష్ట్రంలో 612 మండలాలకు గాను 19 చోట్ల అత్యధికంగా, 228 మండలాల్లో అధికంగా, 302 మండలాల్లో సాధారణంగా వర్షం పడింది. 63 మండలాల్లో లోటు వర్షపాతం నమోదు అయింది.

## డబుల్ బెడ్‌రూవమ్ ఇళ్ల పత్రాల పంపిణీ



**రంగారెడ్డి - ప్రభాత సూర్యుడు**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మంకాల్ లో శనివారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం, మలక్ పేట్, యాఖుత్ పుర, చార్మినార్, చాంద్రాయణగుట్ట సంబంధించి లాటరీ ద్వారా కేటాయించిన 2,230 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించారు.ఇటీవల లక్కీ డ్రాలో రెండు పడకల గదులు దక్కించుకున్న లబ్ధిదారులకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇళ్ల మంజూరు పత్రాలు అందించి,గృహ ప్రవేశాలు చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చాలి, ఆత్మ గౌరవంతో గొప్పగా జీవించాలనే గౌరవ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆలోచనల మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ, తాగునీరు వంటి అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించినట్టు రాష్ట్ర విద్య శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఎన్ఐసీ సంస్థ ప్రత్యేకంగా రూపొందించిన ర్యాండమైజేషన్ సాఫ్ట్ వేర్ ద్వారా ఆన్ లైన్ డ్రా నిర్వహించినట్లు వివరించారు. మంత్రితో పాటు ఎమ్మెల్సీలు సురభి వాణీదేవి, బొగ్గారపు దయానంద్, ఎగ్గే మల్లేశం, మలక్ పేట్ శాసన సభ్యులు బలాల, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ప్రతిమా సింగ్, తుక్కుగూడ మున్సిపల్ ఛైర్మన్ మధుమోహన్ పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాన్ని మంజూరు చేయాలి

**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ముత్యాల యాదిరెడ్డి**



అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు : అబ్దుల్లాపూర్ మెట్ మండలం కుంట్లూరు గ్రామ రెవిన్యూ పరిధి 12వ వార్డులోని 7 కాలనీలలో 800 కుటుంబాలకు పైగా నివాసం ఉంటున్నారని, ఇక్కడ పరిసర ప్రాంతంలో ఎక్కడ కూడా ప్రభుత్వ చౌక ధర దుకాణం లేక ప్రతినెల నిత్యావసర వస్తువులు తెచ్చుకోవడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రజల సౌకర్యార్థం రేషన్ షాపును మంజూరు చేయాలని మండల తహసిల్దార్ అరవింద్ దత్తును కోరారు. ఈ మేరకు ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం స్థానిక వార్డు కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ మాట్లాడుతూ.. 12వ వార్డు పరిధిలోని ప్రభుత్వ సర్వే నెంబర్ 12లో క్రీడా ప్రాంగణం ఏర్పాటు కోసం స్థలాన్ని కేటాయించాలని, రాజకీయ ఒత్తిడి, పక్షపాతం లేకుండా ఓటరు నమోదు ప్రక్రియ నిర్వహించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏశాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బోధనలో మెలకువల మెరుగు కోసమే ఉన్నతి శిక్షణ

**- కోర్స్ డైరెక్టర్ సుఖ్ దేవ్**




కుత్బుల్లాపూర్ - ప్రభాత సూర్యుడు : తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉన్నతి శిక్షణ కార్యక్రమం ఉపాధ్యాయులకు బోధనలో మెలుకువలను మెరుగు పరుచుకునేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని కోర్స్ డైరెక్టర్ సుఖ్ దేవ్ అన్నారు. కుత్బుల్లాపూర్ మండలంలోని విలేజ్ జీడిమెట్ల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉన్నతి శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కోర్స్ డైరెక్టర్ సుఖ్ దేవ్ మాట్లాడుతూ.. ఈ ఉన్నతి శిక్షణ అన్ని తరగతుల ఉపాధ్యాయులకు బోధనలో మెలకువలను పెంపొందించుకునేందుకు అత్యద్భుతంగా ఉపయోగపడుతుందని, ఈ తరహాలోనే విద్య భోజనం చేయాలని సూచించారు. మేడ్చల్ జిల్లాలోని బాచుపల్లి , బాలానగర్ , దుందిగల్, కూకట్ పల్లి, మేడ్చల్ , కుత్బుల్లాపూర్ మండలాలకు చెందిన ఉపాధ్యాయులు మొదటి స్పెల్ లో 74 మంది టీచర్లు పాల్గొనగా, రెండవ స్పెల్ లో 107 మంది టీచర్లు శిక్షణలో పాల్గొన్నారని, ఈ శిక్షణ కార్యక్రమం సెప్టెంబర్ 6 వరకు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి రామకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నాభిశిల (బొడ్రాయి అమ్మవారు), పోత లింగన్నల స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠాపన

అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు : రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్టు మండలం, పెద్ద అంబర్ పేట్ గ్రామంలో ఘనంగా నాభిశిల (బొడ్రాయి అమ్మవారు) మరియు పోత లింగన్నల స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠాపన వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అత్యంత వైభవంగా నాలుగు రోజులు నిర్వహించే నాభిశిల, పోత లింగన్నల స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం శనివారం గణపతి పూజ, ప్రతిష్ట మహా సంకల్పం, హోమములతో మొదలై మంగళవారం బోనాలతో పూర్తవునట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం నిర్వహించిన పూజా , హోమం కార్యక్రమాలలో పెద్ద అంబర్పేట్ కౌన్సిలర్లు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.



# వట్టె జానయ్య యాదవ్ పై కేసులు ఎత్తివేయాలి

**-బిఎస్పి నియోజకవర్గ ఉపాధ్యక్షులు పావిరాల నర్సింహా యాదవ్**




యాదాద్రి - ప్రభాతసూర్యుడు : వట్టే జానయ్య యాదవ్ పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పావిరాల నర్సింహా యాదవ్ డిమాండ్ చేశారు.రామన్నపేట బి ఎస్ పి పార్టీ ఆఫీస్ లో వారు మాట్లాడుతూ బహుజన బిడ్డగా బిసి, ఎస్ సి, ఎస్ టి, మైనారిటీ వర్గాల ప్రజలకు అండగా ఉంటున్నాడనే, ఉద్దేశ్యం తో అగ్రవర్ణాలకు చెందిన మంత్రి జగదీశ్ రెడ్డి జానయ్య యాదవ్ పై అక్రమ కేసులు పెట్టి, కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. బహుజన బిడ్డలు గా తెలంగాణ రాష్ట్ర సాధాన కోసం, ఉద్యమంలో అనేక కేసులు పెట్టి,నిర్బంధాలు చేసిన మా బహుజనులు ఏనాడు భయపడలేదని బహుజన బిడ్డల పోరాట త్యాగాల ఫలితం వలనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని,తెలంగాణ రాష్ట్రం లో బహుజనులు అణచివేతకు గురి అవుతున్నరని,ప్రస్తుత తరుణంలో బహుజన బిడ్డలను బానిసలుగా చూస్తున్న మంత్రి జగదీశ్ రెడ్డి ఓటమే ద్యేయంగా పనిచేయుటకు ప్రతి బిసి, ఎస్ సి, ఎస్ టి, మైనారిటీ వర్గాల బిడ్డలు కంకణ బద్దులై ఉన్నారని అన్నారు.వట్టె జానన్న పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తి వేయాలని లేనియడల మంత్రి జగదీశ్ రెడ్డి బహుజనుల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. జానన్న గతంలోనే అక్రమాలు చేసి ఉంటే, మంత్రి తన పార్టీలోకి ఏ విదంగా రానిచ్చిండు. ఒక వేల బిఆర్ఎస్ లోకి వచ్చిన తరువాత అక్రమాలు చేస్తే మంత్రి అండతో చేసినట్లేగా ఒక సారి విజ్ఞత కలిగిన సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు.మంత్రి జగదీశ్ రెడ్డి , అగ్రకుల అహంకారం తో అణచివేతకు గురి అయిన బిసి,ఎస్ సి,ఎస్టి, మైనారిటీ బిడ్డలు ప్రశ్నిస్తే, అక్రమ కేసులు పెట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బహుజనుల బిడ్డల ఓట్లు వేస్తేనే జగదీశ్ రెడ్డి ఎమ్మెల్యే గా గెలిచి, మంత్రి అయ్యారు అనే విషయం మరిచిపోవద్దు గుర్తుచేశారు.వెంటనే జానయ్య యాదవ్ పై పెట్టిన కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెల్లి మల్లయ్య యాదవ్ మండల అధ్యక్షులు మేడి సంతోష్ ఉపాధ్యక్షులు గూని రాజు ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నరసింహ కోశాధికారి గట్టు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రసకందాయంలో ఖమ్మం జిల్లా రాజకీయాలు

ఖమ్మం -ప్రభాతసూర్యుడు: ఖమ్మంజిల్లా రాజకీయాలు రోజుకింత ఆసక్తికరంగా మారుతున్నాయి. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బీఆర్ఎస్ పార్టీని వీడటం దాదాపు ఖరారైనట్టుగానే కనిపిస్తోంది. ఇక హస్తం పార్టీలో చేరేందుకు ముహూర్తం నిర్ణయించుకోవడమే తరువాయి అన్నట్టుగా పరిస్థితి కనిపిస్తోంది. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి తాజాగా తుమ్మల నాగేశ్వరరావును కలిశారు. ఖమ్మంలోనికి తుమ్మల నివాసానికి వచ్చిన పొంగులేటి ? కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆయనను ఆహ్వానించారు. ఆయన రాక కోసం తాము ఎదురుచూస్తున్నామని తెలిపారు. రెండు రోజుల క్రితం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కూడా హైదరాబాద్లో తుమ్మలతో భేటీ అయ్యారు. పార్టీలోకి రావాలని తుమ్మలను రేవంత్ ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ తనను అవమానించిన రీతిలోనే మాజీ మంత్రి తుమ్మలను ఇప్పుడు అవమానిస్తోందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. పార్టీ నుంచి మిమ్మల్ని మేము తొలగించాం, కాని మీరే వెళ్లేలా చేస్తామనే పరిస్థితిని ఃఖీూ నాయకత్వం చేస్తోందని అన్నారు. అపాయింట్మెంట్ కూడా దొరకలేదని, ఈ విషయాలు చెప్పుకుంటే పరువు పోతుందని తెలిపారు. కాంగ్రెస్లో చేరాలని తుమ్మలను మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నానని పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తుమ్మలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. తుమ్మల రాక కోసం కాంగ్రెస్ శ్రేణులు ఎదురుచూస్తున్నాయని అన్నారు. అయితే పార్టీలో చేరడమన్నది తుమ్మల ఒంటరిగా తీసుకునే నిర్ణయం కాదని, ప్రజల కోరిక మేరకు ఆయన నిర్ణయం తీసుకోవాల్సిన ఉంటుందని పొంగులేటని అన్నారు.కాంగ్రెస్లో చేరాలని తనను ఆహ్వానించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మాజీ మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. తన స్వార్థం, తన కుటుంబం కోసం తాను ఏనాడు పనిచేయలేదని స్పష్టం చేశారు. మంత్రిగా తాను ఖమ్మం జిల్లాను మిగిలిన అన్ని జిల్లాల కంటే మిన్నగా అభివృద్ధి చేశానని అన్నారు. కాంగ్రెస్లో చేరిక గురించి ఆయన ఒక్క మాట కూడా మాట్లాడలేదు. క్లుప్తంగా మాట్లాడిన తుమ్మల నాగేశ్వరరావు పార్టీ మార్పు గురించి కాని, తన మనస్సులో ఏముందోననే విషయం మాట మాత్రంగా కూడా ప్రస్తావించలేదు. అయితే తన రాజకీయ లక్ష్యం సీతారామ ప్రాజెక్టని తెలిపారు.

# రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి అమెరికా పర్యటన 5వ రోజు

**- మెరుగైన వ్యవసాయ ఉత్పత్తుల కోసం కృషిచేయాలి**
**- మంత్రి నిరంజన్ రెడ్డి**



మేరీల్యాండ్-ప్రభాతసూర్యుడు : అమెరికా పర్యటనలో భాగంగా మేరీల్యాండ్ స్టేట్ యూనివర్సిటీని సందర్శించి, విశ్వవిద్యాలయం డీన్ మరియు డైరెక్టర్ క్రెయిగ్ బేరౌటీతో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి భేటీ అయ్యారు. మంత్రి మాట్లాడుతూ బయోటెక్నాలజీ రంగానికి సంభందించి జీనోమ్ ఎడిటింగ్, ఇతర జన్యు సాధనాల వంటి పరిశోధన విషయల్లో పరస్పర సహకారాలు వుండాలి. వ్యవసాయ అభివృద్ధికి వినూత్న వ్యవసాయ సాంకేతికత ఫ్యాకల్టీ ఎక్చేంజ్ కార్యక్రమం చేపట్టాం. తెలంగాణలో మరింత వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రతిపాదనలను సిద్ధం చేసి సమర్పించాలి. రోబోటిక్స్ మరియు కృత్రిమ మేధ కు సంబంధించి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర మేరీల్యాండ్ విశ్వవిద్యాలయం పోషిస్తోంది. వైద్యం, వ్యవసాయం లాంటి కీలక అంశాల్లో ఉపయోగకరమైన పరిశోధనలు, ఆవిష్కరణలు చేయడంలో మేరీల్యాండ్ యూనివర్సిటీ ప్రసిద్ధి అని అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం మరియు అంతర్జాతీయ ఆహార విధాన పరిశోధన సంస్థ (ఇంటర్నేషనల్ ఫుడ్ పాలసీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ - ఎఈఖఖీఎ) మధ్య వ్యవసాయ సహకారాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అమెరికాలోని వాషింగ్టన్ డీసీ లోని ఎఈఖఖీఎ ప్రధాన కార్యాలయంలో సంస్థ ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఇస్టా అధ్యక్షులు, తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ఎండీ కేశవులు, మేరీల్యాండ్ స్టేట్ యూనివర్సిటీ అసోసియేట్ డీన్ ఆఫ్ రీసెర్చ్, పునీత్ శ్రీవాస్తవ, డైరెక్టర్, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ జిమ్మీ స్మిత్ ఇంకా యూనివర్సిటీకి చెందిన ఇతర శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు దళిత బంధు ఇవ్వాలి

**కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వైనాల రాజు**



కమాన్ పూర్ ప్రభాతసూర్యుడు : అర్హులైన దళితుల అందరికీ దళిత బంధు ఇవ్వాలని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. శనివారం కమాన్ పూర్ కాంగ్రెస్ పార్టీ పార్టీ కార్యాలయంల నుండి తహసిల్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి తహసిల్దార్ కు దళిత బంధు దగాపై వినతిపత్రం సమర్పించారు.మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దళిత బంధు నిరుపేదలైన అర్హులకు ఇవ్వాలని ధర్నా చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి వినతిపత్రం అందించి అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీ తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.....-దళిత బంధు పై వ్యతిరేకత కాదు. పారదర్శకంగా కేటాయించకపోవడాన్ని వ్యతిరేకిస్తున్నాము - కమన్ పూర్ అంబేద్కర్ చౌక్ లో భారీ ఎత్తున నిరసన ప్రదర్శన చేశారు అనంతరం వైనాలా రాజు మాట్లాడుతూ-అధికార పార్టీ వారి కొరకేన , బంగ్లలు కార్లు ఉన్నవారి కేన ఈ దళిత బంధు అనీ ప్రశ్నించారు.-అర్హులైన నిరుపేదలకు దళిత బంధు ఇవ్వాలి అన్నారు.అర్హులైన వారికి దళిత బంధు అందజేయా లని కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు.శనివారం కమాన్ పూర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు రాస్తారోకో నిర్వ హించి, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భ0గా అర్హులైన వారికి దళిత బంధం కేటా యించలేదంటూ తమ నిరసన గళాన్ని వినిపించారు. అనంతరం తహసిల్దార్ మోహన్ రెడ్డి కి కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రంగు సత్యనారాయణ గౌడ్, మల్యాల తిరుపతి, ఎండీ అఫ్సర్ భాద్రపు శంకర్ ,ఎర్రన, చిగురు మోనీడయ్య, కటకం రవీందర్, గుమ్మడి సతీష్, కోల నరేందర్,కొంత శ్రీనివాస్, బుసా తిరుపతి , సధి, సాగి శ్రీధర్ రావు ముస్తాక్ రఫీక్ పెంద్యాల రాజు చొప్పరి శేఖర్ చొప్పరీ తిరుపతి, కుషన్ రవి, విష్ణు,చట్లా రయమ్మల్లు,కుక్క రవి ,మంథని నర్సింగ్ లల్లు, రహీం, అజయ్ తదితరులు ఉన్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215